ఖమ్మంలో ఏకైక ఎండోక్రైనాలజిస్ట్ మరియు మహిళా ఫిజిషియన్ హాస్పిటల్
కావ్య హాస్పిటల్స్
ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
ఇం.నెం. 9-1-193/194, పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్, ఓవర్‌బ్రిడ్జి ప్రక్కన, స్టేషన్ రోడ్, ఖమ్మం.
మెగా హెల్త్ క్యాంప్
నేడే బుక్‌చేసుకోండి వెల్‌నెస్ హెల్త్ ప్రొఫైల్
డా॥ కావ్యచంద్ యాలముడి
కన్సల్టెంట్ ఫిజీషియన్ & ఎండోక్రైనాలజిస్ట్
THYROID PROFILE (3): Ultrasensitive TSH (UTSH), Total Thyroxine (T4), Total Triiodothyronine (T3)
LIPID PROFILE (10): Total Cholesterol, HDL Cholesterol - Direct, LDL Cholesterol - Direct, LDL/HDL Ratio, Non-HDL Cholesterol, TC/HDL Cholesterol Ratio, Triglycerides, VLDL Cholesterol, HDL/LDL Ratio, Trig/HDL Ratio
LIVER PROFILE (12): Alkaline Phosphatase, Bilirubin - Direct, Bilirubin - Total, Bilirubin - Indirect, Gamma Glutamyl Transferase, Protein - Total, Serum Albumin, Serum Globulin, SGOT (AST), SGPT (ALT), Serum Albumin/Globulin Ratio, SGOT/SGPT Ratio
KIDNEY PROFILE (8): Blood Urea Nitrogen (BUN) /Creatinine Ratio, Blood Urea Nitrogen (BUN), Calcium, Est. Glomerular Filtration Rate (eGFR), Serum Creatinine, Uric Acid, Urea (Calculated), Urea/SR. Creatinine Ratio
IRON DEFICIENCY PROFILE (4): Total Iron Binding Capacity (TIBC), % Transferrin Saturation Iron, Unsat. Iron-binding Capacity
SERUM ELECTROLYTES (2): Sodium, Chloride
DIABETES PROFILE (2): HbA1c, Average Blood Glucose (ABG)
CBC (24)
Vitamin D - Rs 500
Vitamin B12 - Rs 500
69 టెస్ట్‌లు
~~6,999/-~~
కేవలం 799/- లకే
స్థలం : కావ్య హాస్పిటల్స్
సమయం: ఉ॥ 6-00 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు
ఛైర్మన్: రవీందర్ యాలముడి, Contact 7013911469
సెల్ : 9704617383, 9603202799, 8886565498
ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు
క్యాంప్ తేది : 08-12-2024 ఆదివారం

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 07 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలు ముందడుగు వేయాలి




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల హక్కుల సాధన కోసం, వారి సాధికారతకు అనేక ఉద్యమాలు చేశారని ఆయన స్ఫూర్తితో మహిళలు ముందడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రలో రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు బహుజన మహిళల కర్తవ్యాలు అంశంపై వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు త్రివేణి , పుణ్య శ్రీ అధ్యక్షతన సదస్సు జరిగింది. తొలుత ప్రజా కవి , గాయకుడు జయరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మిగతా 2లో..




3

## రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం తప్పదు



## ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో శుభకార్యాలకు హాజరు...

4

- తమ్ముడు వెంకటేశ్వర్లు నూతన గృహ ప్రవేశం...
- కూతురు అఖిలాండేశ్వరి నిశ్చితార్థానికి హాజరు

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- జిల్లా సహకార అధికారి గంగాధర్
- ధాన్య కొనుగోలు కేంద్ర తనిఖీ చేసిన సహకార అధికారి

3



## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

నిషేధిత మత్తు పదార్థం గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం పట్టుకుని అరెస్టు చేశారు.మండల పరిధి పెద్ద ఆర్లగూడెం శివారులో దుమ్ముగూడెం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో ఈ ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి ఉండడంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు వీరు వివరాలు సేకరించగా బానోత్ కిరణ్ కుమార్ తండ్రి :కిషన్, తండ ధర్మారం గ్రామం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా . తెలంగాణ రాష్ట్రం ఖగపతి ధకడ్, తండ్రి :హరిచంద్ర బెజంగి వాడ గ్రామం, మల్కాజిగిరి, ఒరిస్సా రాష్ట్రం. వారిగా గుర్తించారు. గంజాయి తరలిస్తూ పట్టుబడి అరెస్టయిన ఇద్దరు వ్యక్తులు మరి కొంతమందితో కలిసి ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి నిషేధిత గంజాయి కొనుగోలు చేసి తెలంగాణ ప్రాంతానికి రహస్యంగా సరఫరా చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వీరి వద్దనుండి 97.62 కేజీల గంజాయి, ఒక కార్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణకు విఘాతం కలిగించేలా ఎవరైనా నిషేధిత మాదకద్రవ్యాలు అమ్మినా కొనన్నా, సరఫరా చేసినా, వినియోగించినా, నిల్వ ఉంచినా, సాగు చేసినా,నిషేధిత మాదకద్రవ్యాలకు సంబంధించిన ఏ ఇతర కార్యక్రమాల్లోనైనా పాలుపంచుకున్నా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయి. దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి వ్యక్తుల సమాచారం ఎవరికైనా తెలిస్తే దుమ్ముగూడెం: సిఐ 8712682115, దుమ్ముగూడెం ఎస్ఐ1 8712682118, దుమ్ముగూడెం ఎస్ఐ2 8712682117 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలపాలని వివరాలు అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారు.

## గరికపాటి రాఘవయ్య కుమారులకు ఎంపీ వద్దిరాజు పరామర్శ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలో గరికపాటి రాఘవయ్య కుమారులు ఆంజనేయ ప్రసాద్, వెంకట్రావులను పరామర్శించారు. ఖమ్మం కరుణగిరి నివాసి రాఘవయ్య గత నెల 28వతేదీన మృతి చెందారు. కాగా, ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఉదయం తన సన్నిహితులు శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట ఆదినారాయణలతో కలిసి ఆంజనేయ ప్రసాద్, వెంకట్రావులను పరామ ర్శించారు, వారి తండ్రి రాఘవయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలు ముందడుగు వేయాలి







(మొదటిపేజీ తరువాయి..)

మహిళల అభివృద్ధి కోసం తన గురువు పూలే స్ఫూర్తితో ఉద్యమించడంతోపాటు రాజ్యాంగబద్ధహక్కులు మహిళలకు పురుషులతో సమానంగా కల్పించారని తెలిపారు. తరతరాలుగా మహిళల చదువులకు దూరంగా ఉంచితే పూలే మహానుభావుడు మహిళల చదువులకు జీవితాంతం పాటుపడ్డాడని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి మహిళలు తమ సాధికారత తమ రాజ్యాధికారం కోసం విప్లవత్మక అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి సలహాదారులు విజయ కుమారి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో సగం కన్నా ఎక్కువగా మహిళా ఓటర్లే ఉన్నారని కానీ 16 లక్షల ఓటర్లకు కేవలం మహిళ ఎమ్మెల్యే ఒకరే ఉన్నారని తెలిపారు. రాబోయే కాలంలో మహిళా మణులు 120 నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలుగా గెలుపొందాలని ఆకాంక్షించారు. మహిళలు సామూహిక విజయల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని , దీనికోసం ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సమితి మరో గౌరవ సలహాదారులు చల్లపల్లి స్వరూప రాణి ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మహిళ హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు జరిగాయని మన మన పాఠ్యాంశాలలో ఇది ఎక్కడ నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ను ఒక చట్రం లోనే బిగించారని , మహిళల హక్కుల విషయంలో అంబేద్కర్ ఉద్యమాల గురించి చోటు లేకపోవడం విచారకరమని ఈ విషయంపై అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాయనం అనంతరం సమస్యల పరిష్కారాల కోసం ఏ విధంగా ముందడుగులు వేయాలి ఏవిధంగా సాధికారత సాధ్యం అనే విషయం అవగతం అవుతుందన్నారు. గైనకాలజీ డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ స్త్రీ పురుష అనే తేడా లేకుండా మహిళలను చదువుకునేందుకు ప్రోత్సాహం అందజేయాలని , జీవితంలో స్థిరపడాలి అంటే చదువు ముఖ్యమని, చదువుతోనే విజ్ఞానం , వివేకం పెరుగుతుందని తద్వారా మహిళా సాధికారత వైపు మన అడుగులు పడతాయన్నారు. పూలే అంబేద్కర్ లాస్ఫూర్తితో మహిళల రిజర్వేషన్ అంశంలో సబ్ కోటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిసెస్ ఇండియా రన్నర్ రన్నర్ ఆఫ్ ఫరహా మాట్లాడుతూ విద్య అనేది మహిళలకు సాధికారత కల్పించే అంశమని కేవలం విద్యుత్ తోనే సరిపుచ్చకుండా అన్ని రంగాలలో ఎదిగితేనే మన సాధికారత సాధ్యమన్నారు. దీనికోసం మహిళలు అంబేద్కర్ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వీరనారి మనుల ఆశయా సాధన సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్ నజీమా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ పర్చిన బాటలో నేటి తరం



మహిళలు వీరనారి మణుల వలె మన డిమాండ్ల సాధనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాలతో పాటు ఇతర నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కే. విజయలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు భద్రు నాయక్, ఐద్వా మండల నాయకురాలు రాణి, రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య, జ్యోతి, జాన్ బి, చందు, విజయ, లలిత, సుభద్ర, నాగేంద్ర ,అరుణ, మాధవి, ప్రియాంక, ఉష, తారా దేవి, సుజాత, సృజన, రమణి, సంధ్య, చంద్రశ్రీ, జాన్వీ ,కల్పన, బుజ్జి, సుశీల , నంగారా బేరి సలహదారులు బిపి నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అఖిల్, రవీందర్ నాయక్ , మురళి, వీరన్న నాయక్ , రవి తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం తప్పదు...

**బీఆర్ఎస్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై రాష్ట్రంలో చేపడుతున్న కక్ష సాధింపు చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా రేవంత్ రెడ్డి పాలన తీరు ఉందని బీఆర్ఎస్ నేతలు తాతా మధుసూదన్, సండ్ర వెంకట వీరయ్య తదితరులు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సుందరీకరణ చేసేం దుకు, ప్రజా సందర్శనకు నోచుకోకుండా ప్రభుత్వం ఎందుకు రాజకీయం చేస్తుంది. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తే.. కెసిఆర్ పాలనలో దళితులకు జరిగిన సంక్షేమం గుర్తుకొస్తుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారా..?నాడు ప్రతిపక్షంలో ప్రశ్నించే గొంతుకను అవుతాను అని.. నేడు అధికారం రాగానే ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణచి వేస్తున్న రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోలీస్ స్టేషన్లు, కేసులు కొత్తేమీ కాదు.. ప్రభుత్వ బెదిరింపులకుభయపడతారు అనుకోవడం అవివేకమే..రాష్ట్రంలో పోలీసు వ్యవస్థతో రాజ్యమేలాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇకనైనా తీరు మార్చుకోకపోతే



ప్రజా క్షేత్రంలో మరింత చులకన అవుతారని ఎద్దేవా చేశారు. ఈనెల 9వ తేదీ నుండి జరిగే శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీ శాసన సభ వేదికగా ప్రజా సమస్యలను గొంతెత్తు తామని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలందరినీ ఆశ్చర్యపరిచింది.కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రతిపక్ష నాయకులపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడే భాష తీరు కు ప్రజలు చి కొడుతున్నారు.. ముఖ్యమంత్రి వచ్చి అబద్దాలు చెప్పుతున్నాడు.. చివరికి దేవుళ్లను కూడా మోసం చేస్తున్నాడు.. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం 420 హామీల తో ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలకు ఆశ చూపించి, రైతులను, పేదవారిని, విద్యార్థులను మోసం చేశారనీ, రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో నెలకొన్న దుర్భరమైన పరిస్థితిలకు ముమ్మాటికి రేవంత్ రెడ్డి కారణ మని ఆరోపించారు. గురుకుల పాఠశాలలో చదివే బీసీ, ఎస్సీ, ఎస్టీ & మైనార్టీ బిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార లోకి వచ్చి ఏం ఘనత సాధించారని, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నా రు. తెలంగాణ తల్లి విగ్రహం పై కూడా రాజకీయాలు చేస్తుండడం సిగ్గుచేటు... నేడు అధికారం ఉంది కదా అని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చవచ్చు.. తెలంగాణ బిడ్డల మనసుల్లో నాటుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మీరు చెరపగలుగుతారా ? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, కేసీఆర్ సుపరిపాల నను మరియు కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేసేందుకు చేసే ప్రయత్నాలు విఫల ప్రయ త్నాలు గానే ఉంటాయి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే విషయాలపై రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పరిణామాలను తెలంగాణ ప్రజలు పరిశీలిస్తున్నారని అన్నారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పక మానరని హెచ్చరించారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ప్రతిపక్ష నాయకులను అణిచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రాలను న్యాయస్థానాల వేదికగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రతిపక్ష నాయకుల అరెస్టులతో ప్రజా సమస్యలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతులను అణిచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తరం కాదు. ఈ మీడియా సమావేశంలో మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగో పాల్, ఖమ్మం నగరపార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, దేరంగుల బ్రహ్మం, ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, గుండ్లపల్లి శేషగిరి రావు, లింగనబోయిన సతీష్, మహర్షి, నాయకులు సద్దాం షేక్, బలుసు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లా రాజశేఖర్ జన్మదిన వేడుకలు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డిసెంబర్ 6 ఖమ్మం నగరం ప్రముఖ నాయకులు కీర్తిశేషులు పల్లా జాన్ రాములు వారసులు వారి కుమారు డు పల్లా రాజశేఖర్ వారి స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ మా తండ్రి జాన్ రాములు ఖమ్మం పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జాన్ రాములు అని అన్నారు మా తండ్రి పేరు మీదుగా పేద ప్రజల కోసం రక్తదాన శిబిరాలు వస్త్ర దాన శిబిరాలు ఉచిత వైద్య శిబిరా లు క్రీడాకారులకు ఆటల పోటీలు అనేక సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర నాయకులు పేరం మల్లయ్య, తలారి రాధాకృష్ణ, జర్నలిస్టు పాగ యోనా తదితరులు పాల్గొని పల్లా రాజశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారత రాజ్యాంగ శిల్పి డా.బిఆర్ అంబేద్కర్

- **ఖమ్మం జిల్లా బార్ అధ్యక్షులు నేరెళ్ల**



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారత రాజ్యాంగ రూప శిల్పి డా.బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అనీ, అయన ఆశయాలు ఆచరణీయ మనీ.. ప్రధానంగా నేటి రోజుల్లో భారత రాజ్యాంగాన్ని కాపాడుడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భ ంగా బోనకల్ రోడ్డులో గల ఎన్ లా ఫర్మ్ ఆఫీస్‌లో ఉబ్బలపల్లి నిరోషా ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, పల్లా రాజశేఖర్, ఉబ్బలపల్లి నిరోషా మాట్లాడుతూ...సామాజిక న్యాయం సమానత్వం అసమానతలు లేని సమాజం కావాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కావాలన్నారు. బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశంలో ఎంతోమంది పేద ప్రజలకు అణగారిన వర్గాలకు ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్సూరు, ఇమామ్, వరద నరసింహారావు, శామ్యూల్, సంజీవరావు, ఉల్లోజు జగన్, మెండే శ్రీనివాసరావు, గంటా కిరణ్, గూడూరు వెంకటేశ్వర్లు, పవన్,మునాఫ్, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- **జిల్లా సహకార అధికారి గంగాధర్**
- **ధాన్య కొనుగోలు కేంద్ర తనిఖీ చేసిన సహకార అధికారి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు. శుక్రవారం సహకార అధికారి, ముదిగొండ మండలం మేడిపల్లి, సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామాల్లో పిఏసీఎస్ ల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ళ పరిశీలించి, ఇంతవరకు ఎంత మంది రైతుల వద్ద ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంతమందికి చెల్లింపులు చేసింది, రోజువారి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.



సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడి, సమస్యల గురించి అడిగారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# భారతరత్న అంబేద్కర్‌కు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పార్టీ జిల్లా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళుల ర్పించారు, దేశానికి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు"జై భీమ్ జై భీమ్","జై తెలంగాణ జైజై తెలంగాణ","జోహార్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జోహార్ జోహార్","సాధిస్తాం సాధిస్తాం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం,బెల్లం వేణు, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, సుబ్బారావు, లింగబోయిన సతీష్, ఉమా మహేశ్వర్, భారతమ్మ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి టీఎన్జీఓస్ యూనియన్ ఘనంగా నిర్వహించింది. ఈ సంద ర్భంగా జిల్లా అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అయన మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నివాళులని పేర్కొ న్నారు. యావత్ జాతికి మార్గానిర్దేశం చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ఆసుపత్రి సువరడెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, టీఎన్జీఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, గంగవరపు బాలకృష్ణ, యర్రా రమేష్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, పెద్దినేని రాధాకృష్ణ, విజయకుమార్, వీరన్నారాయణ, గోవింద్, నెల్లూరి రవి, ముఖీద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ శిల్పి డా.బీఆర్ అంబేద్కర్...

- **కొనియాడిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని పురస్కరి ంచుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతం



త్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి సామాజిక సమానత్వం న్యాయం మరియు హక్కుల స్ఫూర్తిపై ఆధారపడి బాబాసాహెబ్ రాజ్యాంగం దేశ ప్రజలకు అత్యంత శక్తివం తమైన సాధనం - దానిని పరిరక్షించడానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని రాజ్యాంగ నిర్మాతకు నా వందనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, సేవాదళ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు ఓబొందయ్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, మద్దినేని రమేష్, అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, జిల్లా సెల్ ఉపాధ్యక్షులు పాషా, గజ్జెల్లి వెంకన్న,గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గడ్డికొప్పుల ఆనంద్ రావు, బండి నాగేశ్వరరావు,సంపటం నరసింహరావు, గద్దం వెంకటయ్య,మహమూద్, నూ కారపు వేంకటేశ్వరరావు,ఫరీద్ ఖాద్రి,భూక్యా సురేష్ నాయక్, కమతం రామక్రిష్ణ, గుడిపుడి వేంకటేశ్వర్లు, రాకేష్, చంద్రిక తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో శుభకార్యాలకు హాజరు...

- **తమ్ముడు వెంకటేశ్వర్లు నూతన గృహ ప్రవేశం...**
- **కూతురు అఖిలాండేశ్వరి నిశ్చితార్థానికి హాజరు**

**మహబూబాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మల కూతురు అఖిలాండేశ్వరి నిశ్చితార్థం హైదరా బాద్ నివాసి ప్రణవ శ్రీనివాస్ -శ్రీలతల కుమారుడు కైలాస్ తో ఘనంగా జరిగింది. వారి సొంతూరు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో వెంకటేశ్వర్లు-పద్మ దంపతులు శుక్రవారం తెల్లవారుజామున వేద పండితుల తో హెూమం, సత్యనారాయణ వ్రతం జరిపించి నూతన గృహప్రవేశం చేశారు. ఆ



తర్వాత నూతన గృహం ఆవరణలో పూలతో అందంగా అలంకరి ంచిన వేదికపై అఖిలాం డేశ్వరి-కైలాస్‌ల నిశ్చితార్థం ఘనంగా జరిగింది.ఈ వేడుకలకు వద్దిరాజు సోదరులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి హాజరై అక్షింతలు వేసి కాబోయే వధూ వరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలకు వద్దిరాజు వెంకటేశ్వర్లు మాతృమూర్తి కమల మ్మ, వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి,వద్దిరాజు మోహన్-వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహే శ్వరి తదితరులు హాజరై కాబోయే వధూవర లకు తమ ఆశీస్సులు అందజేశారు. అలాగే, వద్దిరాజు వెంకటేశ్వర్లు అక్కాబావశీలం లక్ష్మీ-సత్యనారాయణ,అక్క సంగిశెట్టి పద్మ,అన్నల కూతుళ్లు-అల్లుళ్లు సునీత-డాక్టర్ జే.ఏన్. వెంకట్, డాక్టర్ గంగుల గంగాభవాని-సందీ ప్, వెంకటేశ్వర్లు అన్నల కుమారులు వద్దిరా జు శ్రీనివాస్-శిల్ప, నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు ప్రీతమ్, వద్ది రాజు గిరినందన్ తదితరులు కాబోయే వధూ వరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అఖిలాండేశ్వరి అన్న వద్దిరాజు అఖిల్, కైలాస్ తమ్ముడు కార్తీక్ అతిథులు,బంధుమిత్రులకు సాదర స్వాగతం పలికారు.కాబోయే వధూవ రులు అఖిలాండేశ్వరి-కైలాస్ లతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కేక్ కట్ చేయించారు.

# 8న జరిగే సిపిఎం ఖమ్మం డివిజన్ మహాసభ ను జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డిసెంబర్ 8న జరిగే సిపిఐఎం ఖమ్మం నియోజకవర్గస్థాయి మహాస భలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం పిలుపునిచ్చారు. శు క్రవారం స్థానిక సెయింట్ మేరీస్ ఎయిడెడ్ పాఠశాల నందు జరిగే మహాసభల ఏర్పాట్లను సిపిఎం ఖమ్మం ప్రతినిధి బృందం పరిశీలించా రు. 8వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక ఒక్క నిమిషం చర్చి కాంపౌండ్ నుండి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన ఉంటు ందని తెలియజేశారు. కావున నియోజకవర్గ పరిధిలోని ప్రతినిధులం దరూ సకాలంలో హాజరు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగుల మీరా, నాయకులు అంబటిపూడి సుధా కర్, ఉమ్మినేని రాంబాబు, పుట్టా రవి, దాసరి నాగేశ్వరరావు, సత్తారు తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**



అనగారిన బహుజన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ములగపాడు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆ పార్టీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకలజనులకు సర్వహక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయాలను సాధించే దానికోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు కొండా చరణ్, కిరణ్, సిద్ధి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సాయితేజకు ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ వద్దిరాజు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అమెరికాలో నీగ్రోలు కాల్చి చంపిన సాయి తేజకు ఎమ్మెల్సీ తాతా మధుతో తదితర ప్రము ఖులతో కలిసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.గత నెల 30వతేదీన అమెరికాలోని విస్కాన్సిన్ పట్టణంలో ఖమ్మంకు చెందిన సాయితేజను నీగ్రోలు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఆయన మృతదేహాన్ని శు క్రవారం తెల్లవారుజామున ఖమ్మం రాపర్తి నగర్ లోని ఇంటికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధు, సన్నిహితులు శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట ఆదినారాయణ తదితరులతో కలిసి సాయితేజ భౌతికకాయాన్ని సందర్శించి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అమెరికాలో ఉన్నత విద్యనభ్యస్తున్న ఉజ్వల భవిష్యత్తు కలిగిన సాయితేజను నీగ్రోలు పొట్టన పెట్టుకోవడం దుర్మార్గమని తల్లిదండ్రులు నూకారాపు కోటేశ్వరరావు- వాణిలను పరామర్శిస్తూ వ్యాఖ్యానించారు.

- **ముఖ్యమంత్రికి రైతులు లేఖలు ద్వారా పిర్యాదు**

# రుణమాఫీ కాలేదు

**వైరా టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలు రుణ మాఫీలో ఏబై శాతం కూడా ఖమ్మం జిల్లా లో రైతు రుణమాఫీ కాలేదు అని రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట ఉంటుంది అని తెలం గాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా మండ లం గన్నవరం లో రైతు రుణమాఫీ పోరు బాట కార్యక్రమంలో భాగంగా రైతులు ముఖ్య మంత్రికి లేఖలు వ్రాశారు.రైతు రుణమాఫీ పోరు బాట కార్యక్రమం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రారంభించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు,లక్ష రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా నే రెండు లక్షల



రూపాయలు లోపు రైతు రుణమాఫీ పూర్తి అయింది అని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం వాస్తవాలు మరుగున పేర్చే ప్రయత్నం అన్నారు, ఖమ్మం జిల్లాలో బ్యాంకు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసే బాధ్యత జిల్లా నుంచి ఉన్న ముగ్గురు మంత్రులు తీసుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, సాగునీటి సంఘం మాజీ చైర్మన్ వేమిరెడ్డి కొట్టి రెడ్డి, మాజీ సర్పంచ్లు విజయలక్ష్మి, బాణాల వెంకట్రావమ్మ , రైతు సంఘం నాయకులు శీలం వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కారుమంచి జయరాజు, సత్యం రైతులు పాల్గొన్నారు.

# టియస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ విడుదల

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆరవ విద్యా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక యుటిఎఫ్ భవన్ నందు విద్యా మహాసభల పోస్టర్లను రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జాగటి. యాకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో సత్తుపల్లి నందు జిల్లా ఆరవ విద్యా మహాసభలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు మట్టా. రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ. రవి, ఉపాధ్యక్షులు దుర్గాభవాని తదితరులు హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి- ఉపాధ్యాయుల కర్తవ్యాలు అనే అంశంపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి ప్రసంగిస్తారని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు- ఉద్యమాలు అనే అంశంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ.రవి ప్రసంగిస్తారని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను,సెమినార్ లను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి.వెంకన్న, జిల్లా కోశాధికారి వల్లంకొండ. రాంబాబు ,జిల్లా కార్యదర్శులు పి.సురేష్ , డి.నాగేశ్వరరావు , ఎస్.సతీష్, ఉద్దండ్ షరీఫ్, కేశ్యా, మహేష్, కృష్ణయ్య, చిన్న రంగారావు, షరీఫ్, నవీన్ కుమార్,వెంకటనర్సయ్య, రవిబాబు తదితరులు ఉన్నారు.

## యుగ పురుషుడు డా. బీఆర్ అంబేద్కర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ శిల్పి డా.బీఆర్ అంబేద్కర్ యుగ పురుషుడిని మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య కొనియా డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి మాల మహానాడు రాష్ట్ర సీనియర్ నేత గుంతేటి వీరభద్రం బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం ద్వారా అంబేద్కర్ ఆశయాల సాధ నకు మార్గం ఏర్పడుతుందని అన్నారు అణగారిన వర్గాల హక్కులతో పాటు దేశాభివృద్ధికి అంబేద్కర్ బాటలు వేశా రని నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ గ్రామ నాయకులు మరి మేకల నాగేశ్వరరావు చెన్నబోయిన వెంకటనారాయణ బట్టు మధు కందుకూరి వెంకటనారా యణ కొట్టే రాంబాబు కాలే జనార్దన్ కాలే రాజు తోటమ ల శ్రీను కాలే పృధ్వి నాగాటి దుర్గ పి మధు గోగుల శ్రీని వాస్ ముల్లగిరి లక్ష్మయ్య బిందె రమేష్ ఎర్ర గంగాధర్ ధారా ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**కొణిజర్ల, కెరటం న్యూస్**

విద్యారంగ అభివృద్ధికి ఇతోధిక సేవలందిస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం, అనుసరణీయమని తుమ్మలపల్లి ప్రధానోపాధ్యాయులు వి. రాజశేఖర్ అన్నారు. తుమ్మలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభ్యర్ధన మేరకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ గురువారం నాడు 15 కుర్చీలు సమకూర్చగా, ట్రస్ట్ తరపున అనుమోలు నాగేశ్వరరావు అందజేశారు. తుమ్మలపల్లి ఉన్నత పాఠశాలకు అవసరమైన సదుపాయాలు సమకూర్చటానికి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని, పదవతరగతి వార్షిక పరీక్షలలో మంచిఫలితాలు సాధించాలని ట్రస్ట్ ప్రతినిధిగా కార్యక్రమం లో పాల్గొన్న అనుమోలు నాగేశ్వరరావు విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో అనుమోలు గాయత్రి, మైలవరపు పుల్లారావు, నల్లా సాయిబాబు, ఉపాధ్యాయులు రమేష్, సత్యనారాయణ, హరిష్, పద్మ, భద్రయ్య, ఉపేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.